## అధికారులూ ..ఇటు చూడండి



వికారాబాద్, మార్చి 21 : వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లి మా శారద దవాఖాన సమీపంలో ప్రధాన రోడ్డుపై మురుగు నీరు నిలిచి వాహన దారులకు ఇబ్బందికరంగా మారింది. ఎన్నెపల్లిలోని కాలనీ ప్రజలు తమ ఇండ్ల ముందు వాహనాలు, ఇండ్లు కడిగిన నీరు నేరుగా ప్రధానరోడ్డుపైకి చేరుతాయి. అదే విధంగా డ్రైనేజీ కూడా నిండి నీరు రోడ్డుపై పారుతుంది. దీంతో వాహన దారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయి. చిన్న పాటి వర్షం పడినా అదే స్థలంలో ఎక్కువగా నీరు చేరి కుంటలా తలపిస్తుంది. రోడ్డుపై పారుతున్న మురుగు నీటిని చూసి పలువురు పట్టణ ప్రజలు, వాహన దారులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ



బొంరాస్‌పేట్, మార్చి21 : అలింకో సంస్థ సహకారంతో ఆర్టిఫీషియల్ లీవ్స్ దివ్యాంగులకు పరికరాలను ఉచితంగా కోఆర్డినేటర్ రజినికుమారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అందిం చినట్లు మండల ఐఆర్పీ వేణుగోపాల్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసిన పరికరాలలో బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల నుంచి 23మందికి అత్యధికంగా పరికరాలను అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్విజ్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేత




ధారూరు, మార్చి 21: మండల పరిధిలోని కుక్కింద కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు.క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాల, ద్వితీయ స్థానంలో రుద్రారం ప్రాథమిక పాఠశాల నిలిచాయి. ఈ సందర్భంగా కుక్కింద కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న క్విజ్ కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పి అంజయ్య, మెంటర్స్ మల్లేశ్, రాజేందర్, మహేశ్వరీ పాల్గొన్నారు.

## ‘పది’లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషికాలు




వికారాబాద్, మార్చి 21 : పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి , విజ్ఞాన సరోవర ప్రచురణ అధినేత కొండా లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ లోని శ్రీ వివేకావాణి విద్యాలయంలో గత ఏడాది పదో తరగతిలో ప్రతిభ కనబరిచి పదికి పది జీపీఏ సాధించిన 38 మంది విద్యా ర్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య, జాయింట్ సెక్రటరీ బసవరాజ్, రాష్ట్ర సలహాదారు ముజా ర్ రెహమాన్, జిల్లా అధ్యక్షుడు ఎన్ వెంకట్‌రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రకాష్ , నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ , వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ధారూరు, మార్చి 21: మండల పరిధిలోని కెరెళ్లి గ్రామానికి చెందిన కమ్మరి రాములు కుమారుడు నవీన్‌చారి (నాని) గురువారం హైదరాబాద్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కెరెళ్లి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ కుమార్, కొంకలి లాలయ్య, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం.. కేసు నమోదు




తాండూరు రూరల్, మార్చి 21: అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూరు మండలం, వీర్‌శెట్టిపలి గ్రామ శివారులోని కాగ్నా వాగులో నుంచి టీఎస్ 34కె 5892, ఏపీ 28 వై 9114లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# తాగునీటికి తప్పని గోస



వికారాబాద్, మార్చి 21 : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని 6వ వార్డు వెంకటపూర్ తండాలో గిరిజనులకు నీటి కష్టాలు పట్టి పీడిస్తున్నాయి. వెంకటపూర్ తండాకు ఒకే మెయిన్ లైన్‌కు ఐదు పైపులైన్‌లు ఉన్నాయి. మెయిన్ పైపులైన్‌కు ఎదురుగా ఉన్న రెండు పైపులైన్‌లకు మిషన్ భగీరథ నీరు పుష్కలంగా వస్తుంది. కొంత మందికి నీరు అందుతుంది. మిగిలిన పైపులైన్‌లకు నీరు రాకపోవడంతో ఆ పైపులకు కనెక్షన్ ఉన్న ఇండ్లకు నీరు రాక సమస్యలు ఏర్పడు తున్నాయి. రోజు విడిచి రోజు నీరు ఒక గంట మాత్రమే వస్తాయి. దీంతో చివర ఉన్న దాదాపు 30, 40 ఇండ్లకు నీరు రావడంలేదు. కొన్ని ఇండ్లకు కొద్ది పాటి నీరు మాత్రమే వస్తుంది. నీరు సరిపోక పోవడంతో మహిళలు చుట్టుపక్కల వారి ఇండ్ల నుంచి పైపులైన్ వేసుకొని నీటిని పట్టుకుంటున్నారు. మరి కొందరు డబ్బులు ఖర్చు చేసి నీటి ట్యాంకర్‌ను కొనుగోలు చేస్తున్నారు. కొద్దిపాటి నీరు వస్తే మోటర్లు పెట్టి పట్టుకున్నా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలు మార్లు మున్సిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు సమస్యను విన్నవించాం. రెండు లైన్లకు ఒక వాల్వు, మూడు లైన్‌లకు ఒక వాల్వు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అర గంట సేపు ఒక వాల్వు నుంచి నీటిని వదిలాలి. మరో వాల్వు నుంచి అర గంట నీటిని వదిలితే పుష్కలంగా నీరు అందుతాయని గిరిజనులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజుల క్రితం మున్సిపల్ అధికారులు వచ్చి పైపు లైన్ ఏర్పాట్లుకు తవ్వి వదిలేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో గిరిజనులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. నీళ్లు రానిదే నల్లా బిల్లులు ఎట్ల కట్టాలని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

### మేము ఓట్లు వేశాం... నీరెందుకు ఇవ్వరు



గత రెండు సంవత్సరాల నుంచి తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నాం. నీరు రాకపోవ డంతో పక్కింటి వారి నుంచి లేక పోతే బోరు బాయి నుంచి నీటిని తెచ్చుకుంటున్నాం. రాజకీయ నాయకులు, అధికారులు వచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వానికి మేము ఓట్లు వేశాం. మాకు ఎందుకు నీరు ఇవ్వరు. నీరు ఇవ్వక పోతే జీవనం ఎలా గడిచేది. మా బతుకులు ఎవరు బాగు చేస్తారు. ఎనుకటి నుంచి నీటి కోసం ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు కూడా పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలి.

-ఈరిబాయి, వెంకటపూర్‌తండా , వికారాబాద్.

### కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తాం



తెల్లారితే నీటి తిప్పలు తప్పడం లేదు. నీటి సమస్య పరిష్కరించాలని కొన్ని నెలల తరబడి మున్సిపల్ అధికారులకు విన్నవించాం. కాని సమస్య పరిష్కారం కావడం లేదు. చిన్న సమస్యను అధికారులు పరిష్కరిస్తే నీటి సమస్య ఉండేది కాదు. నీరు ఇవ్వకుండానే నీటి బిల్లులు ఎలా కట్టాలి. సరిపడు నీరు లేక పోవడంతో మోటర్లు పెట్టి నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితి . పుష్కలంగా నీరు వస్తే మోటర్లు పెట్టే పని లేదు. సమస్యను వివరించినా.. చూస్తాం..చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు. త్వరగా సమస్య పరిష్కరించి నీటిని అందిస్తే గిరిజనులకు మేలు చేసిన వారు అవుతారు.

-సంగీత, వెంకటపూర్ తండా , వికారాబాద్

# ప్రారంభమైన ‘పది’ పరీక్షలు

■ ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు ■ గంట ముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు



*తాండూరు: విద్యార్థులను పరిశీలిస్తున్న పోలీస్ కానిస్టేబుల్*

తాండూరు, మార్చి 21: పదోతరగతి పరీక్షలు శుక్రవారం తాండూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగాయి. నియోజకవర్గంలోని తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని 22 పరీక్ష కేంద్రాల్లో 3922 మంది విద్యార్థులకు మొదటి రోజు తెలుగు పరీక్షకు 3894 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆయా మండలాల ఎంఈవోలు తెలిపారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెంబర్-1 ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉర్దూమీడియం పాఠశాల, సెయింట్‌మార్క్స్ హైస్కూల్, సెన్‌మేరి హైస్కూల్, న్యూనలంద హైస్కూల్, గంగోత్రి విద్యాలయ, శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల, ఫ్రెంట్‌లైన్ స్కూల్, శివసాగర్ విద్యాలయ, విజయ విద్యాలయ హైస్కూల్‌తో పాటు మండల పరిధిలోని జెడ్‌పీహెచ్ఎస్ కరణ్‌కోట్, జెడ్‌పీహెచ్ఎస్ మల్కాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 13 పరీక్ష కేంద్రాలలో 2277 మంది విద్యార్థులకు 2262 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తాండూరు ఎంఈవో వెంకటయ్యగౌడ్ తెలిపారు. పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, మంబాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 3 పరీక్ష కేంద్రాల్లో 532 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 525 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు పెద్దేముల్ మండల ఎంఈవో నర్సింగ్‌రావు తెలిపారు. అదే విధంగా బషీరాబాద్ మండలం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 2 పరీక్ష కేంద్రాల్లో 424 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 421 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈవో రాములు తెలిపారు. యాలాల జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అగ్గనూరు పాఠశాల, గౌతమి మోడల్ స్కూల్, ప్రతిభ స్కూల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో 689 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 686 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు యాలాల ఎంఈవో డి.రమేశ్ తెలిపారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సబ్‌కలెక్టర్‌తో పాటు విద్యాధికారులు, స్పెషల్ స్క్వాడ్ బృందం పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

**పరిగి:** పరిగిలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి రోజు మొత్తం 1448 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1440 మంది హాజరయ్యారు. పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నెం.1 పరీక్షా కేంద్రంలో 250 మందికిగాను 248 మంది విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ నెం.2లో 249 మందికిగాను 248 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 245 మందికిగాను 243 మంది, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ బాలురలో 243 మందికిగాను 241 మంది, సెయింట్ గాన్‌సలో గార్సియా పాఠశాలలో 168 మందికిగాను 168 మంది, క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 147 మందికిగాను 147 మంది, న్యూ బ్రిలియంట్ స్కూల్‌లో 146 మందికిగాను 145 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలను డీఎస్పీ శ్రీనివాస్ సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. మండల విద్యాధికారి గోపాల్ పదవ తరగతి పరీక్షలను పర్యవేక్షించడంతో వసతులు కల్పించినట్లు తెలిపారు.

**ధారూరు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెరెళ్లిలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ధారూరు, ధారూరు(బాలికల), నాగారం, కెరెళ్లి, కుక్కింద, తరిగోపుల, నాగసముందర్, మోమిన్‌కలాన్, కేజీబీవీ పాఠశాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 292 మంది విద్యార్థులకుగాను 291మంది విద్యార్థులు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజయ్యారు. ధారూరు పరీక్షా కేంద్రం 151మందికిగాను 150మంది, కెరెళ్లి పరీక్షా కేంద్రంలో 141మందికి గాను 141మంది విద్యార్థులు హాజరయ్యారు. ధారూరు పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి గైర్హాజయ్యారు.

**పూడూరు:** మండల పరిధిలో చన్గోముల్ పరీక్ష సెంటర్‌లో 200 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు హాజరు కాలేదని, పూడూరు సెంటర్‌లో 220 మంది, మన్నెగూడ సెంటర్‌లో 187 మంది విద్యార్థులకు గాను పూర్తి స్థాయిలో హాజరైనట్లు మండల విద్యాధికారి సాయిరెడ్డి తెలిపారు.

**బంట్వారం:** కోట్‌పల్లి మండలం కేంద్రంలోని సెంటర్‌లో మొత్తం విద్యార్థులు 187 మంది హాజరు అయ్యారని, అదే విధంగా బంట్వారం మాడల్ స్కూల్ సెంటర్‌లో మొత్తం విద్యార్థులు 201 మందికి హాజరైనాయని ఎంఈవో చంద్రప్ప తెలిపారు.

**బొంరాస్‌పేట్:** మండల కేంద్రంలో ఉన్న రెండు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశా యని మండల విద్యాధికారి హరిలాల్ తెలిపారు. మొత్తం 486 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా మొదటి కేంద్రంలో ఒక విద్యార్థి, రెండవ కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షలకు హాజరుకాలేదని అయన తెలిపారు

**కులకచర్ల:** కులకచర్ల బాలుర పాఠశాల, బాలికల పాఠశాల, పుట్టపహాడ్ ఉన్నత పాఠశాల, ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాల, చౌడాపూర్ మండలంలో చౌడాపూర్ ఉన్నత పాఠశాల, మందిపల్, మరికల్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు మొదటి రోజు తెలుగు పరీక్షను రాశారు. విద్యార్థులకు ఆయా పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసినట్లు కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు.

### పరీక్షా కేంద్రం వద్ద మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ధారూరు,మార్చి 21; ఎండలు తీవ్రంగా ఉండడంతో విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ధారూరు ఎస్ఐ అనిత తెలిపారు. శుక్రవారం ధారూరు మండల కేంద్రంలోని 10వ తరగతి పరీక్షా కేంద్రం వద్ద పరీక్ష రాసి బయటకు వచ్చిన విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంజాద్, హెచ్‌సి అనంద్ తదితరులు ఉన్నారు.

## 27న మన్నెగూడ తైబజార్ వేలం పాట

పూడూరు, మార్చి 21: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 27న మన్నెగూడ తై బజార్ వేలం పాట నిర్వహిస్తునట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాణిక్యం ఓ ప్రకటనలో తెలిపారు. పూడూరు మండలం మన్నెగూడ (అంగడి) తై బజార్ 2025-26 సంవత్సరానికి వేలం పాట గ్రామ పంచాయతీ ఎదుట 27వ తేదిన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాటలో పాల్గొను అభ్యర్థులు ఇంటి పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలన్నారు. వేలంలో పాల్గొను అభ్యర్థులు పాటకు ఓ గంటకు ముందుగానే రూ.10వేలు గ్రామ పంచాయతీ పేరున డిపాజిట్ చేయాలని సూచించారు. వేలంలో పాల్గొని దక్కించుకున్న అభ్యర్థి అదే రోజు సగం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బులు చెల్లించకుంటే రెండోవ స్థానం పాటదారునికి కేటాయించే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి నియమ నిబందనల వివరాలకై గాను గ్రామ పంచాయతీలో తెలుసుకోవాలని తెలిపారు.

## మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

బొంరాస్‌పేట్, మార్చి21 : మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ జరిగిన సంఘటన మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి చోరి చేసినట్లు తెలిపారు. తుంకిమెట్ల గ్రామానికి చెందిన వడ్ల శేఖర్‌చారి ఇంట్లో ఉన్న మరదలు వడ్ల సుష్మితపై ఓ వ్యక్తి ఆమె మీద స్ప్రే వేసి మెడలో ఉన్న రెండు తులాలన్నర బంగారు గొలుసును తీసుకొని పారిపోయాడు.. ఈ విషయంపై వడ్ల శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## గ్రామదేవతల విగ్రహాలు ధ్వంసం

పరిగి, మార్చి 21: పరిగి మండల పరిధిలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామదేవతల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామంలోని మైసమ్మ, పోచమ్మ ఆలయాల్లోని గ్రామ దేవతల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో శుక్రవారం విగ్రహాలను చూసిన గ్రామస్తులు పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామదేవతలుగా కొలుచుకునే అమ్మవార్ల విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కొడంగల్, మార్చి21: తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతులలో ప్రవేశానికి బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ గురుకుల ప్రిన్సిపల్ నగేష్ తెలిపారు.ఈ నెల 31వ తేదీ వరకు www. mjptg bcw reis. telangana,gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 15న హాల్‌టికెట్లు డౌన్లోడ్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు.

## కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని వినతి



*అల్లీపూర్ గ్రామం నుంచి అల్లీపూర్ గేట్ వరకు మధ్య ఉన్న కంకర రోడ్డు*

ధారూరు, మార్చి 21: మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామానికి వెళ్లే కంకర రోడ్డుతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అల్లీపూర్ గ్రామ నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అల్లీపూర్ గ్రామం నుంచి అల్లీపూర్ గేటు వరకు బీటీ రోడ్డు మంజూరు చేసిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఉన్న రోడ్డును తవ్వి పెట్టి కంకర వేశారని, అంతలోనే పనులు అపివేశారని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. .ఇప్పటికైపి బీటీ రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి



బొంరాస్‌పేట్, మార్చి21: రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలను అందించాలని కొడం గల్ వ్యవసాయ అధికారి(ఏడీఏ) శంకర్ రాథోడ్ ఫర్టిలైజర్స్ యాజమానులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మెట్లకుంట, బొంరాస్‌పేట్, తుంకిమెట్ల, బాపల్లితండాలలోని ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీ చేశారు.రైతులకు అమ్ముతున్న ఎరువులు,విత్తనాలకు సంబంధించిన రికార్డులు,స్టాక్ రిజిస్టర్లను అయన పరిశీలించారు.రైతులు విత్తనాలు తీసుకునే సమయంలో రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ యాజమానులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో

## పంటలు ఎండిపోతున్నాయి



కులకచర్ల, మార్చి 21: ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ముజాహిద్‌పూర్‌లోని అక్కమ్మ చెరువు కింద పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని జిల్లా హూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ఎం హుస్సేన్ అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని ముజాహి ద్పూర్ అక్కమ్మ చెరువు కింద వేసిన పరి పంటను కాపాడేందుకు సమయానికి నీటిని అందించేందుకు కాపలాదారున్ని (కేర్ టేకర్) నియమించక పోవడంతో చెరువుకింద నీటిని కొందరు తమ ఇష్టం వచ్చిన విధంగా తమ పంట పొలాలకు తరలిస్తూ కింద ఉన్న పంటకు సరఫరాకు అడ్డు పడుతున్నారన్నారు. ఆయకట్టు పొలాలకు నీరు వెళ్లకుండా చెరువుకింద ఎండిపోయిన వాగులోకి, కాల్వలోకి కరెంటు మోటార్లు వేసి తరి పొలాలకు నీరు వెళ్లకుండా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దీన్ని అడ్డుకోవల్సిన ఇరిగేషన్ అధికారులు తమకేమిప ట్టనట్లుగా వ్యవహరించడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి మోటార్లు తొలగించే విధంగా చూడాలని అన్నారు. దీనికిగాను కేర్ టేకర్‌ను నియమించాలని కోరారు. లేనిచో జిల్లా హూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను కలుస్తామని అన్నారు.

## బ్యాంకు తెరిచి ఉంచారు..బోర్డు తీయడం మరిచారు




బొంరాస్‌పేట్, మార్చి21 : మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బొంరాస్ పేట్ శాఖలో గురువారం సిస్టమ్స్ పనిచేయడం లేదని బ్యాంకు బయట గేటుకు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ విషయం గమనించిన ఖాతాదారులు వెనక్కి వెళ్లిపోయారు. అయితే శుక్రవారం సిస్టమ్స్ పనిచేస్తున్నా కూడా సిస్టమ్స్ పనిచేయడంలేదు అనే బోర్డు తీయలేదు. దీంతో నిరాశతో అనేకమంది ఖాతాదారులు వెనక్కి వెళ్లిపోయారు. బ్యాంకు తెరిచి లావాదేవీలు జరుగుతున్నా సిబ్బంది బోర్డును తీయకుండా నిర్లక్ష్యం వహించారు. బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంపై ఖాతాదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
**NT-330663-All**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.370 of 2024**
**Between**
SHIRIRAM CHITS (INDIA) (P) L.T.D., BR.Mahabubnagar thought Legal Manger and G.P.A. Sri Asgar Abbas S/o Md. Mazhar Hussain, aged 42 Years, R/o Mahabubnagar.
**... Disputant/Claimant**
And
3. Kotha Ramesh Kumar S/o Chandraiah, aged 32 years, Occ: A.R Police Constable, Shadnagar. R/o H.No: 2-35, Kanmankalva Vi, K.V Ranga Reddy Dist -509340.
**...Opponents**
Claim for Recovery of Rs.4,25,850/- (Rupees Four Lakhs twenty five thousand eight hundred fifty only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **29-03-2005** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ సి.సంపత్ కుమార్ తండ్రి గోపాల స్వామి, నివాసం: కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగిర్, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా వారు దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తులను దాని యజమాని పి.రాజేందర్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి, నివాసం: లంగర్‌హౌస్, హైదరాబాద్ వారి నుండి చెల్లుబాటగు అమ్మకం ప్రతిఫలానికి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. నా క్లయింట్ పై సదరు యజమానితో ఒప్పందం కుదుర్చుకొని అమ్మకం ప్రతిఫలంలో భాగంగా బయానాగా కొంత మొత్తాన్ని చెల్లించారు. నా క్లయింట్ త్వరలోనే మిగిలిన అమ్మకం ప్రతిఫలం చెల్లించి అమ్మకం లావాదేవీ పూర్తిచేయాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరికైనా పై సదరు లావాదేవీకి ఏవేని అభ్యంతరాలు కలిగి ఉన్న లేదా సదరు షెడ్యూల్ ఆస్తులపై ఏవేని మూడవ పార్టీ క్లెయింలు ఉన్నచో ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 7 రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో సంప్రదించండి. ఈ ప్రకటన తర్వాత ఎలాంటి అభ్యంతరాలు/మూడవ పార్టీ క్లెయింలు అందనిచో నా క్లయింట్ ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు మరియు షెడ్యూల్ ఆస్తిపై ఎలాంటి మూడవ పార్టీ క్లెయింలు లేవని భావించి అమ్మకం లావాదేవీని పూర్తి చేసుకుంటారు.

షెడ్యూల్ ఆస్తులు
**షాబాద్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.1 మరియు 2009లో అన్ని ప్లాట్లు, ఖాళీ ప్లాట్ నెం.68 విస్తీర్ణం 180 చ.గజాలు, ప్లాట్ నెం.86 విస్తీర్ణం 187 చ.గజాలు, ప్లాట్ నెం.91 విస్తీర్ణం 221 చ.గజాలు, ప్లాట్ నెం.97 విస్తీర్ణం 244 చ.గజాలు, ప్లాట్ నెం.61 విస్తీర్ణం 237 చ.గజాలు మరియు ప్లాట్ నెం.98 విస్తీర్ణం 150 చ.గజాలు యావత్తు.**

సం/- **సి.మహేష్ గౌడ్,** అడ్వకేట్
ప్లాట్ నెం.9, శ్రీ రాజ రాజేశ్వరి కాంప్లెక్స్, చేవెళ్ల బస్‌స్టాప్ ఎదురుగా, మెయిన్ రోడ్, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా, సెల్ నెం. **9908518008, 9000923293, 7989328651.**
తేది: 22.03.2025, ప్రదేశం: మొయినాబాద్.

**PUBLIC NOTICE**

On behalf of my client K. Bagavandas S/o. K. Aseervadam R/o Pulivendula, Y.S.R Kadapa District the general public as well as state revenue department are here by informed that my client has already executed sale deed infavour of Nisarga Foundations (a registered trust 2005-06) for selling of open land available in Nandigoam Village and Mandal in survey Nos. 1270, 1271. 1272. 1274, 1275. 1276, 1281 and 1282 comprising of Ac.98.36gts and the said deed is yet to be registered. Hence Sri Nitish Harwalker has no title and if any further transactions would be done related to above property with Sri Nitish Harwalker it will become Null and Void and my client as well as my clients buyer not responsible. Further a W.P.16625 of 2024 is pending before Hon'ble High Court on this issue. This Public Notice is in continuation of Public Notices Published on 23-08-2023 and 17-10-2024 in Nameste Telangana Daily News Paper.

Sd/- **NAGARAJU & ASSOCIATES**
LEGAL FIRM
Flat No.102, Reliance Residency, Opp: NTR Stadium, Domalguda, Hyderabad.